# ఘనంగా గోకులాష్టమి వేడుకలు

## అలరించిన చిన్నారులు



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 7, మనం న్యూస్‌: శ్రీ కృష్ణాష్టమి వేడుకలను జిల్లాలో ఉత్సాహంతో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నారులు కృష్ణుని వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. సుందర సత్సంగంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ప్రత్యేక పూజలతో నిర్వహించారు. పాత వెంకటేశ్వరుల గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నా పెద్ద తేడా లేకుండా పలువురు పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. సాంప్రదాయ దుస్తులతో, కోలాటాలతో పట్టణమంతా భక్తిభావంతో నిండిపోయింది. కృష్ణుడు, గోపికల వేషధారణలో వేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

-చేర్యాలలో...

శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చేర్యాల

మిగతా 2లో..







# మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం | 8 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 6


# వనదుర్గ సాక్షిగా..

- రెండుగా చీలిన బీఆర్ఎస్ • దేవేందర్‌రెడ్డియే టార్గెట్
- తానే తప్పు చేయలేదంటూ దేవేందర్‌రెడ్డి ప్రమాణం • ఋజువులతో అసమ్మతి నేతలు





పాపన్నపేట, సెప్టెంబర్ 07, మనం న్యూస్‌: ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ రెండుగా చీలిందా అంటే ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తుంటే ఔననే అనిపిస్తుంది. శాసనస భ్యురాలు పద్మ భర్త దేవేందర్‌రెడ్డి కేంద్రంగా అవినీతి ఆరోపణల పర్వం తెరమీదికి వచ్చింది. ఇన్నేళ్ల కాలంలో తమకేమీ చేయలేదంటూ అసమ్మతి నేతలు ఆరోపణలు చేస్తుంటే నేను లేకుంటే వారికి ఈ స్థాయి ఎక్కడిదంటూ దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలోతమ ఎదుగుదలను చూసి ఓర్వలేకే కొందరు చిల్లర డ్రామాలకు తెరతీసారని దేవేందర్‌రెడ్డి

మిగతా 2లో..

# దేశంలో పెద్ద మోడీ...రాష్ట్రంలో చిన్న మోడీ

- అదానీ, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ
- చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ
- రాహుల్ గాంధీ జోడోయాత్రతో బీజేపీకి వణుకు
- కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్
- మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజేపీ
- మాజీ ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

4 లో



# ఘనంగా గోకులాష్టమి వేడుకలు

మొదటి పేజీ తరువాయి..

మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిఓలని అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో చిన్నారులు కృష్ణుని, రాధా గోపికల వేషధారణలో అంరదరినీ అలరించారు. అంతకుముందు తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణుడు,





గోపికలుగా అలంకరించి స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారుల్లో చిన్నతనం నుండి పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాల పట్ల మక్కువ పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**–సంగారెడ్డిలో....** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సంగారెడ్డి గణేష్ నగర్‌లోని శ్రీ కృష్ణ మందిరంలో టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దేవాలయ



కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక ఆహ్వానం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనములు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, సిడిసి మాజీ ఛైర్మన్ విజయేందర్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లేశం పాల్గొన్నారు.

అదేవిధంగా పట్టణంలోని పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రీ కృష్ణుడి విగ్రహాన్ని ఉయ్యాయలలో ఉంచి భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులు కృష్ణుడు, రుక్మిణి, గోపికల వేషధారణ ప్రదర్శనలు చేసి ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు.



మొదటి పేజీ తరువాయి..

ఆరోపిస్తుంటే, పార్టీ కోసం ఎంతో చేశాం, కనీస గుర్తింపు లేదు, ముమ్మాటికీ రెబల్ అభ్యర్థిగా మాలో ఒకరు ఉంటారంటూ అసమ్మతి నేతలు సవాల్ చేస్తున్నారు. తాను ఏ అవినీతికి పాల్పడలేదంటూ దేవేందర్‌రెడ్డి వెళ్లి మంజీరా నీటిలో మునిగి తడి బట్టలతో దుర్గమ్మ సాక్షిగా తప్పు చేయలేదంటూ ప్రమాణం చేస్తే తప్పులేవో, ఒప్పులేవో ఆ దుర్గమ్మే చూసుకుంటుంది, అవినీతి ఆరోపణలను సాక్షా ్యలతో అమ్మవారి కాళ్ల చెంతన పెడుతున్నామంటూ అసమ్మతి నేతలైన పలువురు పలు పత్రాలను పాదాల చెంత ఉంచారు. అవినీతి ఆరోపణలు వాస్తవమో, అవాస్తవమో అన్నీ దుర్గమ్మే చూసుకుంటుందని ఇరు వర్గాలు అంటున్న వేళ బీఆర్ఎస్ మాత్రం రెండుగా చీలిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెదక్ శాసనసభ టికెట్‌ను తన కొడుకు రోహిత్‌కు ఇవ్వలేదని మైనంపల్లి ఆరోపణలు చేసిన నేపథ్యంలో ప్రస్తుత తతంగం చూస్తుంటే అసమ్మతి నేతల వెనుక మైనంపల్లి ఉన్నాడేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**–తానే తప్పు చేయలేదు –దేవేందర్‌రెడ్డి**



## వనదుర్గ సాక్షిగా...

తాను అవినీతికి పాల్పడలేదని ఇఫ్కో డైరెక్టర్, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి తన అనుచర గణంతో వెళ్లి మంజీరా నదిలో మునిగి మంజీరా నదిలో వనదుర్గా సాక్షిగా ప్రమాణం చేశారు. ఈ సంందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకే అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, గత పదేళ్లలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. ఏ ఒక్క కాంట్రాక్టర్ దగ్గర రూపాయి ఆశించలేదని, కోనాపూర్ సొసైటీ విషయంలో అవినీతి ఆరోపణలు చేస్తున్న వారే సొసైటీ పరిమితిని రూ. 30 లక్షల నుండి, రూ. 40 కోట్ల టర్నోవర్‌కు ఏ విధంగామారిందో వివరించాలన్నారు. ఏడుపాయల విషయంలో అవినీతికి పాల్పడ్డానని, దీంతో సీఎం కేసీఆర్ తనకు చీవాట్లు పెట్టారంటూ చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదన్నారు. తన సంపాదనలో 80 శాతం మేర సమాజ సేవ కోసమే ఖర్చు చేస్తున్నానని, నేడు ఆరోపణలు చేస్తున్న వారంతా నా సహాయం పొందిన వారేనన్నారు. ఆరోపణలు చేసే వారు గ ల్లీ దాటని లీడర్లన్నారు. దేవేందర్‌రెడ్డి వెంట మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, జెడ్పి వైస్ ఛైర్మన్ లావణ్యరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ బట్టి జగపతి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**–అమ్మే అంతా చూసుకుంటుంది**

ఎవరు అవినీతి చేశారో, ఎవరు తూతూ మంత్రంగా ప్రమాణం చేశారో వన దుర్గా అమ్మవారే చూసుకుంటారని బిఆర్ఎస్ నేతలు నరేందర్, జీవన్ రెడ్డి, రాజిరెడ్డిలు అన్నారు. మరికొంతమంది నియోజకవర్గంలోని నాయకులతో కలిసి వీరంతా మంజీరా నదిలో మునిగి పసుపు బట్టలతో దేవేందర్‌రెడ్డి



చేసిన అవినీతి ఆధారాలను దుర్గమ్మ చెంతన ఉంచారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కోట్ల రూపాయలను కమీషన్‌ల పేరుతో వసూలు చేశారని , కిరాయి ఇంట్లో ఉన్న దేవేందర్‌రెడ్డికి నేడు ఇన్ని ఆస్తులు ఎక్కడివన్నారు. కోనాపూర్ సొసైటీలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, అవినీతి బాగోతం బయటపడకుండా కోర్టు నుండి స్టే తెచ్చుకున్నది వాస్తవం కాదా అన్నారు. చిన్నశంకరంపేట భూ దందాలకు సంబంధించిన ఆధారాలను సీఎం కేసీఆర్‌ను కలిసి వివరించనున్నట్లు తెలిపారు. ఏ ఒక్క నాడు నియోజకవర్గ అభివృద్ధిని, నియోజకవర్గ పరిధిలోని నాయకులను పట్టించుకోని ఎమ్మెల్యే పద్మ తమకు వద్దని, తమలోనే ఒకరికి అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో రెబర్‌గాగా బరిలో ఉంటామన్నారు. ఎదగకుండా అణిచివేయడం, కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించడం వారి నైజామన్నారు. ఉద్యమ కాలం నుండి తాము పార్టీలోనే ఉన్నామని, పద్మ ఎమ్మెల్యే అయ్యాక కూడా వారి వెంటే ఉన్నామని, ఎంతో అభిమానంతో పచ్చబొట్టు కూడా వేయించుకున్నామని, కానీ వారి అవినీతి పనులు నచ్చకనే బయటకు వచ్చామన్నారు.

# ఆర్టీసీ బాదుడు

## ప్రశ్నిస్తే రూ.50..లేదంటే రూ.60

## లబోదిబోమన్న ప్రయాణీకులు



ప్రయాణికుడి ప్రయాణించిన టికెట్

హుస్నాబాద్,సెప్టెంబర్ 07,(మనం న్యూస్)ః ధరాఘాతంలో అల్లాడుతున్న సామాన్యుడి పై ఆర్టీసీ రూపంలో మరో పిడుగు పడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటికే సర్కార్ ఎన్నో సార్లు ఆర్టీసీ చార్జీలను పెంచింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోహెడ మండలంలోని బస్వాపూర్ మోయతుమ్మెద వాగు ప్రవహిస్తుందని వేరే రూట్‌లో బస్సును నడుపుతున్నా మంటూ ప్రయాణికుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు ఆర్టీసీ అధికారులు. హుస్నాబాద్ నుండి సిద్దిపేటకు రూ.50 చార్జీ ఉంటే ప్రస్తుతం రూ.60 వసూలు చేస్తున్నారు. గురువారం ఉదయం వరంగల్ డిపో–1కు చెందిన టిఎస్03యూసి6289 నెంబర్ గల బస్సు హుస్నాబాద్ నుండి సిద్దిపేటకు ఉదయం తొమ్మిది గంటలకు బయలుదేరింది. అప్పటికే మోయతుమ్మెద వాగు ఉధృతి తగ్గడంతో బస్సును రోజు నడిపే రూట్‌లోనే తీసుకెళ్లారు. దీంతో బస్సులోని ఓ ప్రయాణికుడు రోజు నడిపే రూట్‌లోనే నడుపుతున్నారు కదా పది రూపాయిలు ఎందుకు ఎక్కువ తీసుకున్నారంటూ కండక్టర్‌ను ప్రశ్నించాడు. దీంతో అతనికి మాత్రం రూ.50 టిక్కెట్‌ను అందజేసారు. మిగతా ప్రయాణికులందరి దగ్గర మాత్రం రూ.60 వసూలు చేసారు. ప్రశ్నిస్తే రూ.50 తీసుకుంటారు లేదంటే రూ.60 తీసుకుంటారా అంటూ కొందరు ప్రయాణికులు కండక్టర్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. వరద తగ్గినప్పటికి ఆర్టీసీ అధికారుల సమన్వయం లేకపోవడంతో ఆర్టీసీ ప్రయాణికులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషమై ఉన్నతాధికారులు వెంటనే దర్యాప్తు చేసి సదురు వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బస్సు నంబర్

**కుమారస్వామి – బాధితుడు**

నిత్యం హుస్నాబాద్ నుండి సిద్దిపేటకు ప్రయాణిస్తు ఉంటాను. ప్రతిరోజు రూ.50 మాత్రమే టిక్కెట్‌కు తీసుకోనేవారు. కానీ గురువారం మాత్రం రూ.60 తీసకున్నారు. ఇదేమీ అని అడగగా బస్వాపూర్ వద్ద మోయతుమ్మెద వాగు వరద వస్తుండటం వలన వేరే ప్రాంతం నుండి సిద్దిపేటకు తీసుకువెళ్తున్నాం అందుకే రూ.10 ఎక్కువ అని కండక్టర్ సమాధానమిచ్చారని ఆయన తెలిపారు. అయితే ప్రతిరోజులాగే గురువారం కూడా అదే రూట్‌లో బస్సు పోయినప్పటికి రూ.60 వసూలు చేసారు. వెంటనే ప్రయాణికుడు కండక్టర్ దగ్గరికి వెళ్లి ప్రతి రోజు వెళ్లే దారిలోనే వెళ్తుంది కదా ఎందుకు ఎక్కువ డబ్బులివ్వాలని అడిగారు. వెంటనే ఎక్కువ తీసుకున్న రూ.10 నాకు తిరిగి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేయగా అలా ఇవ్వడం కుదరదంటూ కండక్టర్ సమాధానమిచ్చారని ఆయన తెలిపారు.

## గిరిజన తండాల అభివృద్ధికి

# ప్రభుత్వం కృషి

**తండాల రోడ్లకు మహర్దశ**

**రోడ్ల నిర్మాణానికి రూ.31.58 కోట్లు మంజూరీ**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**



హుస్నాబాద్,సెప్టెంబర్ 7,(మనం న్యూస్)ః గిరి జన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుం దని హుస్నాబాద్ ఎమ్మె ల్యే వొడితల సతీశ్ కుమా ర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని తండాల రోడ్ల నిర్మాణా లకు రూ.31.58 కోట్లు మంజూరీ అయ్యాయని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుకున్నామని ఆయన తెలిపారు. తండాలలో మౌళిక సదుపాయాల కోసం అధిక నిధులు కేటాయించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన నాయకుడు సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రోడ్ల నిర్మాణానికి అడగగానే నిధులు మంజూరీ చేసిన గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎన్నికలు సాఫీగా నిర్వహిద్దాం

**బార్డర్ చెక్‌పోస్టుల వద్ద బందోబస్తు**

**ఎన్నికల నియమావళికి లోబడి పని చేయాలి**

**హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్**

హుస్నాబాద్,సెప్టెంబర్ 7,(మనం న్యూస్)ః త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను సాఫీగా నిర్వహిద్దామని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో గురువారం ఇతర జిల్లాల సరిహద్దు పోలీస్ అధికారులతో ఏసిపి వాసాల సతీశ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి సతీశ్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్క పోలీస్ అధికారి అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా పట్టు కలిగి ఉండాలని ఆయన చెప్పారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా, ఇబ్బందులు సృష్టించే వారిని వెంటనే బైండోవర్ చేయాలన్నారు. గత ఎన్నికల్లో సమస్యలు సృష్టించిన వారి పై ప్రత్యేక నిఘా పెట్టాలని, సమస్యలు సృష్టించాలని ప్రయత్నం చేసే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దుల వద్ద బార్డర్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, జనగామ జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఆయన చర్చించారు. అదే విధంగా మద్యం, నగదు, సరఫరా నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యల పై శ్రద్ధ వహించాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల పోలీస్‌లు వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి సంబంధిత పోలీసు అధికారులు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి, హుస్నాబాద్ సి.ఐ.కిరణ్, తిమ్మాపూర్ సి.ఐ. ఇంద్రసేనారెడ్డి, హుజురాబాద్ రూరల్ సి.ఐ. సంతోష్, ఎల్కతుర్తి సి.ఐ.ప్రవీణ్, హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్, కోహెడ ఎస్.ఐ. తిరుపతి, అక్కనపేట సబ్ఇన్‌స్పెక్టర్ తాంద్ర వివేక్, చిగురుమామిడి ఎస్.ఐ.రాజేశ్, వంగర, ఎల్కతుర్తి, వేలేరు, సైదాపూర్, ముల్కనూర్, ఎస్.ఐ.లు తదితరులున్నారు.



# ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వర్తించాలి

**- పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి**

**- హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలెం**



హుస్నాబాద్,సెప్టెంబర్ 7, (మనం న్యూస్)ః ఎన్నికలు విధులను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలని హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలెం అన్నారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మూడు జిల్లాల పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులతో గురువారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బెన్‌షాలెం మాట్లాడుతూ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉన్నందున ప్రత్యేకంగా పరిగణించాలన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల రూట్ మ్యాప్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఎన్నికలు సాఫీగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల విధులకు నియామకమైన అధికారులు ఎన్నికల సంఘం అదేశాల మేరకు విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్, హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి, హుస్నాబాద్ సి.ఐ.కిరణ్, తిమ్మాపూర్ సి.ఐ.ఇంద్రసేనారెడ్డి, హుజురాబాద్ రూరల్ సి.ఐ. సంతోష్, ఎల్కతుర్తి సి.ఐ.ప్రవీణ్, హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్, కోహెడ ఎస్.ఐ. తిరుపతి, అక్కనపేట సబ్ఇన్‌స్పెక్టర్ తాంద్ర వివేక్, చిగురుమామిడి ఎస్.ఐ.రాజేశ్, వంగర, ఎల్కతుర్తి, వేలేరు, సైదాపూర్, ముల్కనూర్, ఎస్.ఐ.లు తదితరులున్నారు.

# దేశంలో పెద్ద మోడీ..రాష్ట్రంలో చిన్న మోడీ

హుస్నాబాద్,సెప్టెంబర్ 7,(మనం న్యూస్): దేశంలో పెద్ద మోడీ...రాష్ట్రంలో చిన్న మోడీ (కేసీఆర్) ప్రజలను పట్టించుకోకుండా నియంతృత్వ ధోరణితో రాజ్యమేలుతున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ, బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర చేపట్టి సంవత్సరం అవుతున్న సందర్భంగా ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన పాద యాత్రకు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి హజరైనారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోని ప్రజాస్వామిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుంటే దేశాన్ని రక్షించుకోవాలని ఐకమత్యంతో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి బిజేపీకి వ్యతిరేకంగా నఫ్రత్ చోడో..భారత్ జోడో అనే నినాదంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసారని ఆయన గుర్తు చేసారు. బిజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆ పార్టీ వాట్సాప్ యూనివర్సిటీ రాహుల్ గాంధీని అసమర్ధుడిగా చూపించే ప్రయత్నం చేసిందన్నారు. రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ, నాయనమ్మ ఇందిరాగాంధీలు దేశం కోసం ప్రాణాలర్పిస్తే బీజేపీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆయన మండిపడ్డారు. నరేంద్ర మోడీ, అమిత్ షా అనే ఇద్దరు గుజరాతీలు అదాని, అంబానీ అనే గుజరాతీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆయన ఆగ్రహాం వ్యక్తం చేసారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అంటగడుతున్నడాని ఆయన ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మొదలైన మార్పు తెలంగాణలోను వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రను బీజేపీ అడ్డుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసిందని జోడోయాత్రతో బీజేపీకి వణుకు పుట్టిందన్నారు. భారతీయ జనతా పార్టీ నుండి ఈ దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతిపక్ష




పార్టీలన్ని ఏకమై ఇండియా కూటమిగా ఏర్పడితే నేడు నరేంద్ర మోడీ ఆ పేరు వినడానికి భయపడుతున్నాడని ఆయన తెలిపారు. మేకింగ్ ఇండియా అని కార్యక్రమం చేపట్టిన మోడీ నేడు ఇండియాను భారత్ అనే పేరు మార్చే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. భారత్, ఇండియా పేరు ఏదైనా విద్వేషం వద్దు అని రాహుల్ గాంధీ అంటున్నారని ఆయన తెలిపారు. భారత్ జోడో యాత్రతో చైతన్యవంతులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దిగుమతి, కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, ఇంద్రసేనరెడ్డి, అక్కనపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, కౌన్సిలర్‌లు చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, నాయకులు ఎం.డీ.హసన్, వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజేపీ

### మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి సర్కార్ మత విద్వేషాలను రెచ్చగొడుతుందని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి విమర్శించారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. మతాల, కులాల పేరిట చిచ్చు పెట్టి ఓట్లు దండుకునేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రశాంతంగా ఉన్న పట్టణ, గ్రామాల్లో లేని రాగ విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. వీటిని అణిచివేయడానికే రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని ఆయన గుర్తు చేసారు. అందరం ఒక్కటే అని నినాదంతో జోడోయాత్ర చేసారన్నారు. వామపక్షాలన్నీ కూటమిగా ఏర్పడి ఇండియా అని పేరు పెట్టుకుని పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తుందన్నారు. దీంతో భయపడిన మోడీ సర్కార్ వెంటనే ఇండియాగా ఉన్న దేశం పేరును భారత్‌గా మార్చాలనే ఆలోచన ఇప్పుడెందుకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. నోట్ల రద్దుతో ప్రజలెన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్రం తీసుకువచ్చిన జిఎస్‌టితో చిరు వ్యాపారులు చితికిపోయారన్నారు. తినే సరుకుల మీద కూడా జిఎస్‌టి వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పన్నుల రూపంలో మోడీ సర్కార్ పేదల నడ్డీ విరుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## బీజేపీలో చేరిన కర్ణకంటి మంజులారెడ్డి



హుస్నాబాద్,సెప్టెంబర్ 7,(మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో సామాజిక సేవకురాలుగా అందరికి సుపరిచితురాలే. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ టిక్కెట్ కోసం కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను ఆమె తెలిపారు.

### పేదలకు అండగా సీఎం సహాయనిధి

### డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



ములుగు, సెప్టెంబర్ 7, మనం న్యూస్: సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడి అన్నారు. ములుగు మండల కేంద్రానికి చెందిన చర్లపల్లి జాంగిర్‌కు మంజూరైన 1.83 వేలు, ఎండి, జాఫర్‌కు మంజూరైన రూ.54 వేల రూపాయలు, తోడేటి నవీన్‌కు మంజూరైన రూ. 65 వేలు,బోయిని గీతకు మంజూరైన రూ.22 వేల సీఎం సహాయనిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు డి సిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దండె కరుణాకరెడ్డి, ఆకుల శ్రీరామ్, తీగుళ్ల కనకయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న నూతన ఐఓసి భవనం ప్రారంభం

### అదనపు పనులకై రూ. 6 కోట్లు మంజూరు చేయాలి

### పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 7, మనం న్యూస్: దుబ్బాక నియెజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, దుబ్బాకలో నూతనంగా నిర్మిస్తున్న ఐఓసి కార్యాలయ భవనం 11వ తేదీన ప్రారంభించడం జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం రోజున నూతనంగా నిర్మిస్తున్న ఐఓసి భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ సముదాయ భవనానికి 2018లో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి పనులు చేపట్టక నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించడం జరిగిందని, ఈనెల 11న మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా భవన ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి కాలేదని, అదనంగా మరో రూ. 6 కోట్లు మంజూరు చేయాలని మంత్రి హరీష్‌రావును కోరుతున్నామన్నారు. తాను గెలిచినప్పటి నుండి దుబ్బాక అభివృద్ధి విషయంలో రాజీపడలేదని, అసంపూర్తిగా ఉన్న వంద పడకల ఆసుపత్రి, ఐఓసి బిల్డింగ్, ఐటిఐ భవనాలు పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఐటిఐ కళాశాలకు అడ్మిషన్‌లు జరుగుతున్నాయని, ఈ నెలలో కళాశాలను కూడా ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఐఓసి భవనానికి వచ్చే రహదారి మట్టితో కూడుకొని ఉందని, బిటి రోడ్డు వేస్తే త్వరగా చేరుకునే అవకాశం ఉందని, వంద పడకల ఆసుపత్రికి వేసిన మాదిరిగి సిసి రోడ్డు వేయాలని పంచాయతీరాజ్



శాఖను కోరుతున్నామన్నారు. చిన్నచిన్న పనులుపెండింగ్‌లో ఉన్నాయని, ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరుతున్నామన్నారు. అనంతరం భూంపల్లి, అక్బర్‌పేట మండలం ఎనగుర్తికి చెందిన పిట్ల రాములు ప్రమాదవశాత్తు కూడవెల్లి వాగులో గల్లంతైన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి తగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ సుంకు ప్రవీణ్, మచ్చ శ్రీనివాస్, శ్రీకాంత్‌రావు, పుట్ట వంశీ, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, సంజీవ్, బాచి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వధువుకు పుస్తెమట్టెల పంపిణీ



దౌల్తాబాద్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బాధిత కుటుంబం గతంలో తండ్రి కోల్పోవడంతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో గృహ నిర్మాణానికి లక్ష రూపాయలు ఆర్థిక చేశారు. నేడు గజ్వేల్ మెడికల్ సంతోష్ సహకారంతో వారి కుటుంబానికి చెందిన సమీర వివాహానికి పుస్తెమట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా తోటబుట్టువులా తోడుండి అండగా నిలిచి ఎప్పటికీ సహాయ సహకారాలు అందిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యం, ఏఎంసి డైరెక్టర్ పబ్బ అశోక్ పిఏసిఎస్ డైరెక్టర్ చిక్కుడు సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ దుర్గేష్, జయరాంరెడ్డి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### సామాన్యులపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

### సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః కేంద్రంలోని నరేంద్రమోదీ హయాంలోని బీజేపి ప్రభుత్వం రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం మోపుతందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణ సంగాపూర్ కమాన్ వద్ద సిపియం ఆధ్వరయలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే, విమానం, పోర్టులు, బ్యాంకింగ్, రోడ్డు సేవలను ప్రైవేటుపరం చేస్తుప్రజలపై తీరని భారం మోపుతుందన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులను అదాని, అంబాని వంటి కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం కోసం ఉపయోగపడే సేవా రంగాలైన విద్య, వైద్యం, విద్యుత్ వంటి రంగాలను ఒక్కోటిగా ప్రైవేటుపరం చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యాన్ని దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కులం, మతం, తెగల పేరుతో



ప్రజల మధ్య భేదాలు రెచ్చగొట్టి ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడే విధంగా రాజ్యాంగం రక్షించుకునేలా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అహ్మద్ పాష, వెంకట్ చారి, శేఖర్, సాదిక్, నర్సింలు, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



దౌల్తాబాద్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలపరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బీజేపి యువ నాయకులు చిదుగు సతీష్ గౌడ్, దౌల్తాబాద్ మండల కేంద్రంలోని లింగం మృతి చెందిన విషయం తెలుసుకొన5ఇ వారి కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు గురువారం పరామరిచి ఓదార్చారు. చిన్న వయసులోనే వారు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుబ సభ్యులకు అండగా ఉంటామని వారికి భరోసానిచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కిషన్, జిల్లా నాయకులు కుమ్మరి నర్సింలు, రామస్వామి గౌడ్, భూపాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



దౌల్తాబాద్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయా పార్టీల నుండి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని అప్పాయిపల్లి, నర్సంపేట గ్రామాలకు చెందిన ఆయా పార్టీల కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాకలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, మాజీ దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డితోనే గతంలో అభివృద్ధి సాధ్యమైందన్నారు. కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలను చూస్తుంటే ఈసారి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి విజయం ఎవరూ ఆపలేరన్నారు. నర్సంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, ఎస్సీ సెల్ అద్యక్షులు బండారు లాలు, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు దశరథరెడ్డి, మాజీ సర్పంచ్ భద్రయ్య, ఆంజనేయులు గౌడ్‌తోపాటు పాల్గొన్నారు.



## నీలం మధుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

### బిసి వర్గాల డిమాండ్

పటాన్‌చెరు, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో బిసి సంఘాల ఆధ్వర్యంలో నీలం మధు ముదిరాజ్‌కు మద్ధతుగా బిసి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు ముదిరాజ్‌కు పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఆర్ఎస్ తరుపున పోటీ చేసేలా సీఎం కేసీఆర్ అవకాశం కల్పించాలని కోరారు. నీలం మధు బిఆర్ఎస్ అభివృద్ధి కోసంనిరంతరం కష్టపడ్డారన్నారు. సీఎం కేసీఆర్ వెంటనేనీలం మధు ముదిరాజ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని, లేనిపక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయించి అన్ని వర్గాలను ఏకం చేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, నర్సింలు, రమేష్, ముత్యాలు, నాగభూషణం, లక్ష్మీనారాయణ, శ్రీహరి, మహేష్, లక్ష్మణ్, సత్యనారాయణ, బల్‌రాం, రాజు, మల్లేష్, నరేష్, గోపాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెమట్టెలు అందించిన వైస్ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి



తొగుట, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన పిట్టల కనకవ్వ సంజీవుల కుమార్తె వివాహానికి తొగుట వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో పుస్తెమట్టెలను పంపిణీ చేసినట్లు తొగుట ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య తెలిపారు. నిరుపేదలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమట్టెలు అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చినశ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్న ఆయకులు స్వామి, కరాణకర్, వెంకట్,జర్నలిస్టు లింగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొరివి కృష్ణ స్వామి జయంతి వేడుకలు



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః హైదరాబాద్ తొలి మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని పండుగ సాయన్న విగ్రహం వద్ద ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాగుల రాజు ఆధ్వర్యంలో కొరివి కృష్ణ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ఐకమత్యం, అభివృద్ధి కోసం కృష్ణస్వామి ఎంతో కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు జయమ్మ, మండల ముఖ్య సలహాదారుడు బలరాం, ముదిరాజ్ యూత్ విభాగం మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ , సంఘం గ్రామాధ్యక్షులు బాలయ్య, నరేష్, సుధాకర్, పుల్లయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

–గజ్వేల్‌లో... కొరివి కృష్ణస్వామి 130వ జయంతి సందర్భంగా గురువారం సికింద్రాబాద్‌లోని కృష్ణస్వామి విగ్రహం వద్ద జంయతి వేడుకల్లో జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, జిల్లా నాయకులు దాస్, కొరివి కృష్ణ స్వామి జిల్లా అధ్యక్షులు పిట్టల రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ మాజీ మేయర్, రచయిత, పాత్రికేయుడు, ముదిరాజ్ స్థాపకుడు కొరివి కృష్ణస్వామి అని కొనియాడారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ముదిరాజ్ ఓటు బ్యాంక్ బలంగా ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఎక్కువ మంది బానిస కులంలోని ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోవడం చాలా బాదాకరమన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసిన ముదిరాజ్‌లకు సీటు ఇవ్వాలని వారు కోరారు.

## ఉప్పల శ్రీనివాస్ సేవలు ప్రశంసనీయం

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు ప్రశంసనీయమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన నిరుపేద మహిళ వడ్డె రాజేశ్వరి కుమార్తె అఖిల వివాహానికి పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ సహకారంతో పుస్తెమట్టెలు, ఆర్థిక సాయం అందించారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు ఎంగలి రాజు, నాయకులు రాజేష్, రాంబాబు, నర్సింలు, నందు, కర్ణాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిని చూస్తే మోదీకి వణుకు

### -వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

### -రాహుల్ భారత్ జోడో యాత్ర నేటితో సంవత్సరం పూర్తి

### -టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం




సిద్దిపేట, సెప్టెంబర్ 7, మనం న్యూస్ ప్రతినిధిః రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు , కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేటలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో ఏర్పడిన ఇండియా కూటమిని చూస్తే మోదీకి వణుకు పడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతోనే జమిలి ఎన్నికలకు పూనుకున్నారన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టినభారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ సైతం పెరిగిందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ముందుకు సాగితే వచ్చ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.

**-కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం**

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు డా. సూర్యవర్మ అన్నారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు, ప్రజలపై బీజేపి ప్రభుత్వంపై ఉన్న ద్వేషాన్ని బట్టబయలు చేసేందుకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారన్నారు. ఈ యాత్ర ద్వారా యువతలో చైతన్యం వచ్చిందని, బీజేపి దేశానికి చేస్తున్న ద్రోహాలను వారు గుర్తించరన్నారు. భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. బీజేపి, బిఆర్ఎస్ పార్టలు మతం, కులాల ప్రాతిపదికన దేశవ్యాప్తంగా విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్షద్ హుస్సేన్, డిసిసి ప్రధాన కార్యదర్శి మున్నా, డిసిసి ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్, సీతా బాలు, డిసిసి సేవా దళ్ ప్రధాన కార్యదర్శి మోతె కుమార్, డిసిసి ఓబిసి సెల్ కార్యదర్శి జంగిటి బాల్‌రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః ప్రజలకు ఎప్పటి కప్పుడు వార్తలను చేరవేస్తూ సేవచేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని అల యన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమ వనజ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకుఎన్నో రకాల సేవలందిస్తున్నామని తెలిపారు. కష్టాలను ఓర్చుకొని వారి జీవితాలను ఫణంగా పెట్టి జర్నలిస్టులు వార్తలను సేకరిస్తూ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారన్నారు. వత్తిపరంగా న్యాయం చేస్తూ జర్నలిస్టులు తమదైన శైలిలో సమాజానికి అనుగుణంగా సాంకేతికతతో వార్తలు రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ అంజయ్య, మాజీ గవర్నర్ రాజేశ్వర్‌రెడ్డి, వైస్ గవర్నర్‌లు బాల్‌చంద్రం, శివకుమార్, రామచంద్రం ఇపాల్గొన్నారు.

**-సంతోషిమాత దేవాయలంలో**

సంతోషిమాత దేవాలయంలో విలేకర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్చకులు పొడిచేటి రామకృష్ణ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి విలేకర్లకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాంకాల నవీన్ కుమార్ మాట్లాడుతూ సమాజానికి ఎంతో సేవ చేస్తున్న విలేకర్ల సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం విలేకర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, అందులో భాగంగా దేవాలయంలో అమ్మవారు ఆశీర్వచ నం ఇవ్వడం జరిగిందన్నారు. జర్నలిస్టులు బాగుంటేనే సమాజం బాగుంటుందని, వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గాదగోని సత్యం గౌడ్, అమర్‌నాథ్, ప్రభాకర్, కళ్యాణి, సువర్ణ, ఎక్స్ అఫీషియో సభ్యులు మధుసూదన్‌రావు, కార్యనిర్వహణాధికారి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత, కులాల మధ్య చిచ్చు పెడుతున్న ఎమ్మెల్యే

### బీజేపి నాయకులు గడీల శ్రీకాంత్ గౌడ్



పటాన్‌చెరు, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః స్థానిక ఎమ్మెల్యే అసమర్థ పాలన వలన ప్రభుత్వ వైఫల్యాల వలన వాటిని కప్పిపుచ్చు కోవడానికి ఎమ్మెల్యే గూ డెం మహిపాల్‌రెడ్డి యు వత, కులాల మధ్యన చి చ్చు పెడుతున్నారని బీజేపి నాయకులు గడీల శ్రీకాం త్ గౌడ్ ఆరోపించారు. ఇస్నాపూర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి రాజకీయ పబ్బం గడుపుకునే విషయంలో ఉన్న శ్రద్ధ ప్రమాదవశాత్తు మరణించిన వారిని పరామర్శించి వారిని ఆదుకోవడంలో లేదని విమర్శించారు. తమ సొంత రాజకీయ లబిధ కోసం కుల రాజకీయాల్లో కీలు బొమ్మగా మారి ఆత్మమత్యాయత్నం చేసిన భాస్కర్ అనే వ్యక్తి మెరుగైన వైద్యం అందించాలని, గతంలో ఎ్నడూ భాస్కర్‌నుగాని, వారి కుటుంబ పరిస్థితిని గానీ మీ నాయకులు ఎందుకు అడిగి ఆదుకోలేకపోయారు అని ప్రశ్నించారు. గుమ్మడిదల మండల కేంద్రంలో వరద నీటిలో కొట్టుకుపోయిన భాస్కర్ మృతికి ప్రభుత్వం, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ బాధ్యత వహిస్తూ వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిన్నారం మండలం మంగపేట గ్రామానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి మద్యం సేవించి కుల రాజకీయాలకు తెరలేపుతూ సామాజిక మాధ్యమాల ద్వారా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ఒక కులాన్ని కించపరుస్తూ మాట్లాడడం సరికాదని, వెంటనే క్షమాపణ చెప్పాలని కోరగా క్షమాపణ చెప్పిన అనంతర అతన్ని భయభ్రాంతులకు గురి చేసిన తర్వాత ఆ వ్యక్తి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ సందర్భంగా కుల రాజకీయాలకు తెరలేపుతూ యువత మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వచ్చే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్, సంగారెడ్డిజిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, పటాన్‌చెరు మండల అధ్యక్షులు కావలి వీరేశంతోపాటు పాల్గొన్నారు.

## ఘనపూర్ క్లస్టర్‌కు గోపాలమిత్ర మంజూరు



నంగునూరు, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః నంగునూరు మండలం ఘనపూర్ క్లస్టర్‌కు గోపాలమిత్ర పోస్టు మంజూరైనట్లు పశుగణాభి వృద్ధి సంఘం జిల్లా కార్యనిర్వహ ణాధికారి డా. కొండల్‌రెడ్డి తెలి పారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనె ల 15వ తేదీన సాయంత్రం 5 గంటల లోగా జిల్లా పశుగణాభి వృద్ధి సంఘంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గోపాలమిత్ర ఎంపికకు అభ్యర్థులకు కనీసం 18 – 35 ఏళ్ల వయసు వారై ఉండాలని, క్లస్టర్‌కు ఎంపికైన అభ్యర్థి క్లస్టర్ పరిధిఓలని ఘనపూర్, కొడరాజ్‌పల్లి, అక్కెనపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థి అయి ఉండాలన్నారు.



## తెల్లాపూర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః తెల్లాపూర్ మున్సిపల్ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో గీతపారిశ్రామిక సహకార సంఘం వెలిమల గ్రామ కమిటీ ఆద్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి భూమిపూజ చేసి ఆయన మాట్లాడారు. 350 ఏళ్ల క్రితం నాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మరాఠయోధుడు ఛత్రపతి శివాజీ సమకాలీకులు తెలుగు గడ్డపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌లు తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను ఆరు నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులని కొనియాడారు. పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు ట్యాంక్‌బండ్‌పై వారి విగ్రహాన్ని ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చాని తెలిపారు. ఈ కార్యక్రమంలతో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, కౌన్సిలర్లు రవిందర్‌రెడ్డి, సుచరిత కొమురయ్య, శ్రీశైం, బాబ్జి, ఉమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెమట్టెల పంపిణీ

కొండపాక, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వధువు వివాహానికి సర్పంచ్ పుస్తెమట్టెలు అందజేశారు. గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గ్రామానికి చెందిన బవసరాజు యాదగిరి కూతురు రేణుక వివాహ నిమిత్తం పుస్తెమట్టెలు అందజేశారు. సాటి వారికి ఆపదలో ఆదుకోవడంలోనే నిజమైన సంతోషం ఉంటుందన్నారు.

## ఈనెల 10న టియుడబ్ల్యూజే జిల్లా మహాసభ



సిద్దిపేట, సెప్టెంబర్ 07, మనం న్యూస్ ప్రతినిధిః ఈనెల 10వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి ఆడిటోరియంలో టియూ డబ్ల్యూజే జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని టియుడబ్ల్యూజేపే అధ్యక్షులు రంగాచారి, ప్రధాన కార్యదర్శి అజయ్‌లు తెలిపారు. గురువారం నాడు సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మహాసభ సన్నాహక సమావేశం జరగగా వివరాలను వెల్లడించారు. ఉదయం 9:30 గంటలకు జరిగే మహాసభకు ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్, యూనియన్ జాతీయ నాయకులు కె. శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే ప్రజాప్రతినిధులు రమణారావు,రఘు, శ్రీనివాస్‌రెడ్డి, నాయిని సంజీవరెడ్డి, రంగధాంపల్లి శ్రీను, ఫయాజ్, ప్రసాద్, యూసుఫ్, పరమేశ్వర్ తదితదరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి దరిపల్లి చేయూత



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ః సిద్దిపేట పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివాసముంటున్న సంశొద్దీన్ కుమార్తె వివాహానికి టిపిసిసి సభ్యులు దరిపల్లిచంద్రం, డిసిసి మైనార్టీ జనరల్ సెక్రటరీ శాబొద్దీన్‌లు 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ముందు వరుసలో నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, రాకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.